ఉ॥ ఆమహివల్లభుండు మహినాహితపశ్చిమభాగభాక్తమ । స్తో మములార్చిరేలుపరిశుద్ధములైనపగళ్లొనర్పతే । జోమయవారథంబుగ డుసొంపుననెక్కిచరించెనేడుమా । ర్గేమరిజెప్పుచున్ సురగిరీంద్రముజుట్టు ప్రతీనవైఖరిన్॥

చ॥ తనరథవేగమర్కుని శతాంగముతోనెనజేసిపోవుచో । ఘన తరమైననేమి మొనగాడినచోట్లుసముద్రసప్తకం । బనసుతికెక్కెసంధు లలరారెనుదీవులు నాజగంబునన్ । బనుపడియంతరీపములువార్ధులకున్ సదృశంబులైతగున్॥

గీ॥ జలధిచుట్టుసాగరులుగుండ్రముగనుపా । తాళతలముదాకథ

రణిద్రవ్వి । రదియునిదియుగలసి యవనీజనులచేత । సాగరంబున్నాప్రశస్తిగాంచు॥

గీ॥ ధాత్రిజెరుచువారి దగ్ధంబుసేయక । నేలయుండుచంద్ర హేళినయను । డనఘులారసగర తనయులందరికికా । లావసానమయ్యెనడలనేల॥

క॥ అనిపల్కివారిపిడ్కొ । ల్పినగీములకరిగిరంత భీమతరఖని । త్రనికాయము ఖాయుధములు । గొనితొలిదెస మొదలు చేసుకొనిత్రవ్విరిలన్॥

ఉ॥ ఈగతిచక్రవర్తి సుతులేపున ద్రవ్విపురందరాశన । య్యాగహయంబుగానక సమగ్రధరోద్ధరణాబ్జభృద్భుజా, భోగిసదృగ్రదాగ్రములుభూమితలంబాగిమోవగ్రాలుశీ । తాగమరుత్కుజేందు విశదాంశువిభాసితహాస్తినొక్కెడన్॥

క॥ పొడగాంచియగ్గజేంద్రుని । కడుభక్తింబూజజేసి కడిమిబ్రహాద్భా । నుడుగలదెసకరిగియుద । త్తడినందువెదకిరిబహువిధంబులవారల్॥

ఉ॥ వారువమున్నహీపసుత వారములారసికానకేగుచో । వారికిదోచెనొక్కెడనవారితదానమరందనిర్ఝరో । దారసువాసనాభృతమదభ్రమరంబగు పుండరీకమ । న్వారణతల్లజంబుతరువాతతదంతిక భూప్రవేశులై॥

చ॥ నతియొనరించియర్చలిడి నాగముపిడ్కొనియామ్యదేశమం । చితగతిజొచ్చియాహయము జిక్కెడలాగెరుగంగలేకను । న్నతినిద్రివిక్రముంగెలుచు నాజనువామననామవహావళా । పతిపొడగాంచిమ్రొక్కిప్రియభక్తినిపూజలొనర్చిసాగరుల్॥

చ॥ దితిజదిశాతటంబునకు దీవ్రగతింజనివాజివార్తద । క్షితిజవిదూరకున్నజనుదెంచుచుదీనికి మార్దవద్యుతి । ప్రతిమముదంబునాకుముదవారణమొప్పగ డానిగాంచిసం । స్తుతిబెరయించిపూజలిడి జొచ్చిరి వారుణదిగ్వసుంధరన్॥

గీ॥ అచటహరినిగానకంజనాగముబోలి। యంజనాఖ్యనాగమతు
లదానసిరుఁగో । త్కటముల నెగడుటగనిదాని । కర్చలిచ్చివినుతులా
చరించి॥

శా॥ దానింబాసిమహాబలాశనృపపుత్రవ్రాతముల్ జొచ్చిబా ।
శానందారసిగానలేకరుగగన్పట్టెఁసుధాంధోధిరా । ద్దానింబోలినదంత
ముల్ధరణిహా త్తంబుప్పదంతాభిధం। బౌనాగంబుదనూపరాజితసువర్ణాంగం
బొగిస్సుంగలఁ॥

గీ॥ గంధవాహకోణగజపర్యనొనర్చి శివసఖాశకరిగిసవనసైం
ధ। వంబునచ్చటచటపరికించిపరికించి। గానలేకరాజసూనులపుడు॥

చ॥ అనిమిషధామసామజచయంబులకెల్లను సార్వభౌమమో ।
యనదగుసార్వభౌమ మనుహస్తినిగాంచిప్రదక్షిణించివే। వినుతులొన
ర్చియర్చలిడి వీడ్కొనియచ్చటవాసిఫాలలో । చనకరుబంతరంబునరు
సాగిరుదగ్రరుషావిలోకులై॥

క॥ ఈకరణిసాగిఫాలా । లోకాశంజొచ్చితీండ్రిలుచునె మకునె
ర్జఁ। రాకొమరులొక్కచోగని। రాకాండంబునుదదంతికావనిసీమఁ॥

సీ॥ శుభ్రత్యగ్రశరణాసై శుద్ధతారకయోగముండెనా పటికంపుదం
డగ్రాల। రాగంబుభక్తవారముగ్రోవబొంగెనా దలకెంజడలదళ్ తళలు
జెలగ। సాగరాంగారాళిగ్రాగకొల్పులువిప్ప గడెగెనానరమోద్పుగనుల
వరల। సాత్వికశ్రీదెల్పునరణిశుభ్రమృదూర్ధ్వపుండ్రకద్వాదశంబువెలు
గొంద। నొక్కమునిరాజుగ్రహములందుగ్రకరుని। పగిదితెరగంటివెండు
లోపద్మనయను। చందమునవిధిశివమూర్తుఁలందునిమఁ। లాకృతినె
నంగుచున్నవారతనిగాంచి॥

ఉ॥ అద్దిరవాజిచోరుడిపుడక్షులకుంబొడగట్టెఁనినా। గ్రద్దరిపొ్రి
ద్దుపట్టిపెనుగద్దియయొద్దికిద్రోయుటొప్పవే। సుద్దులికేలనంచుపరశుప్ర
ముఖాయుధధారులై దెసల్ । బద్ధలువారనార్చిమునిపై నిగుడించిరిపె
క్కుకై దువుల్॥

గీ॥ ఇవ్విధంబున సాగరులేపు రేగి । కపిలముని మీఁద మోరుగులుగా
దుఱుకు । కైదువులు నువ్వనవికొండ గదియుతూల । ఖండ కాండంబుల
య్యెదగ్ధామహిమ॥

క॥ కనరెనసి బాసవాల్గార । కనుగొనలువిచ్చె శిఖిశిఖాజాలవి
నూ । తనవిస్ఫులింగకోటులు । వనజభవాండావకాశ భాగమునిండన్॥

సీ॥ తొలుదొల్త శిఖలు జిట్టలుగట్టితాకి సాగర శరీరంబులు గాల
జొచ్చె । నావెన్కచూత్కారమధికమై గ్రొన్పొగల్లగ నభాగంబెల్ల గ్రమ్ము
కొనియె । నటుపిమ్మటనుజట చ్ఛటనినాదములతో పృథుకీకసావళుల్పైటి
లిపడియె । నాతరువాత కీలాతతుల్వాడినిల్చి గుప్పుగుప్పునమండి నిప్పుల
య్యె । నంతషష్టిసహస్ర సంఖ్యాకమైన । బూదికుప్పలపింక దన్నునివశే
ఙ్యా । నగ్రభాగంబునందు తారాచలముల । కరణినుత్సేధమూతుణాలై
క్రాలుచుండె॥

క॥ తాపసులార జగత్పరి । తాపపరుల్పాపకర్మతనుల దయాత్ముల్ ।
శ్రీపతిచే నాపద్వా । రాసారాంబుధిమునింగి యడగుటరిదియే॥

మ॥ సగరుండక్కడ నంశుమంతుగని వత్సానీపితృవ్యుల్దివిన్ । జగ
తిన్ శోధనజేసి భోగధరవాసంబుల్గ్రగులై జొచ్చిరే । పగవారడ్డము వచ్చిరో
యకటయశ్వంబిందు దేరైరినే । వ్వగబాలై తిమిబొమ్ము తెమ్ము హరినవ్వాతన్
ల్మదిం గాంచుమున్॥

క॥ తడయంగారణమెద్దియొ । కడమబడెన్ జన్నమకట గడువేగ
మునన్ । నడచి పొడగాంచి మసలి । త్తడిదేలేరోరులు నీవు దక్కకుమారా॥

క॥ నావిని యూపినయుగ్రశ్రీ । భావుండంశుమదభిఖ్య పార్థివసుతుడు ।
ర్వ్యవిబుధాశీఃకర్తుల । తోవెడలి నృపతికిమ్రొక్కి దుర్గాంతగతిన్॥

శా॥ వాలుంసింగిణి కేడెముం నియోడలన్వాణంబుగీలించి । ర్వా
లీఢాహితఘూసపుంజదహనుం డారాసుతుండా పిత్రు । వ్యాళుల్ద్రివ్వినగ
తన్ ముంగని సముగ్రాశ్చర్యచిత్తుడై । యాలో జొచ్చినిరున్నతోన్న
మితభాగానీకము న్గాంచుచున్॥

క॥ చనిచని రాజసుతుఁడుత్తా । ర్ణవకున్మల్లటయు నటవిరూపా
క్షుముఁగ । న్గొనసమ్యోదానికాయన । ఘనపూజలుసల్పివినుతి గరపు
చుబల్కెన్॥

ఉ॥ సామజరాజమజ్జనకజాలముగ్రుచ్చునగల్చివార్వమున్ । దే
మహిద్రవ్వియూడకరుదెంచిరిగన్పడరేడనుండిరో । యీమఘవాశి జేపడి
మహాధ్వరమింకటసాగుసేయనన్ । ప్రేమవచించెనగ్గజము పేశలభాషల
తోదయాళువై॥

క॥ ఈతావుగడచిచనుము । జ్ఞాతాప్తకులీనదారకుసత్యంబుఁగన ।
వ్వైతానాజానేయము । జేతోముద మొదవయాగసిద్ధిఘటించున్॥

ఉ॥ నావినినంతసింపుచు ధనంజయదిగ్గజముఖ్యసౌరగం । తావ
శపట్కదర్శనమొనర్చి సపర్యలు జేసిసంస్తుతు । ల్గా వెలయించియమ్మొ
దటిదాని తెరంగుననాడవించుగో । త్రాపభునందనుండరిగె రాజకిరీటధి
శాతటంబునన్॥

గీ॥ అరిగితత్ప్రదేశమందధ్వరాశ్వంబు । నెమకిగానలేక నృపకు
మారు । డవలకొంతదూర మటుబోయికపిలాభి । ధానహాదినిహారిసతం
డుగాంచి॥

శా॥ కైలాసాచలపాళినాగసక రష్మాపాలపుత్రచ్ఛటో । త్తా
లాంగోన్నతభస్మరాసుల లకార్ధమ్యాగ్రభాగంబునన్ । గ్రాలంగన్గెనిదుః
ఖసాగరమహా కల్లోలరేఖాంతరో । ద్వేలత్రాసితచిత్తుడైయనఘమూ
ర్తిన్దనస్మునిగ్రామణిన్॥

క॥ డాసిప్రియభక్తితోనతి । జేసిపొగడెనిట్లుతండ్రుసింధుశరధిమ ।
స్తాసీనసుధాంధస్సరి । దాసారోచ్చాలనోర్మికాత్యార్భటులన్॥

రగడ॥ జయజయమాధవ సద్వనమాధవ । జయజయహృత్ప్రి
యసతతోమాధవ । మామవకమలామలహృదయాలయ । మామవా
నుకంపామకరాలయ । జననస్థితిలయచర్యాకరుడవు । పనకాదికకంజవిభా
కరుడవు । విధిముఖసుర సేవితచరణుండవు । వ్యధబాపెడికరుణాచరణుం

డవు । నిన్నెరుగక దుర్నీతినిమాదారి । లున్నతకాయములుడిగిరిసాదర। మున్నించుమునను మన్మథసుందర । సన్నుతపృష్ఠస్థలధృతమందర । కావ గలేవా గమములభవభవ । దానవమెత్తిదయగనుము సువిభవ । భా స్వాదుపబింబశ్రీలోచన । దానవగర్వవితానవిలోచన । కపిలాకారము గన్నమురారీ । విపులాపతివై వెలసినశౌరి॥

క॥ సుడికైదువదారయంశవు । టోడయండగుకపిలయమినిహృ దయాబ్జమునం । దిడిభక్తిమరి యుసీగతి । నుడివెనగరపౌత్రకుండనూ నార్భటులన్॥

ఉ॥ తానుతరింపనెంచి విదితంబుగకర్దమునాత్మనాధును । జ్ఞాన మెరుంగజేయుమని సన్నుతిజేసిననీకుగల్గువం । తానముచేకృతార్థతను దాల్చెదవంచనిబోవబుట్టియ । మ్మానిని దేవహూతినిరమాధవధన్యను జే సితెన్నగన్॥

మ॥ అనిమిత్తంబుగరావణుండలిగిదివ్యాస్త్రాళిసీమీదరు । వ్వీన నవ్వీరుని ముష్టినొంచియు భయావేశంబునొందించిముం । దనిలోరామ సమాకృతిన్ దునిమి వ్రేయంజాలుదునిన్నుబొ । మ్మనవేఘోరనిశాటదు ర్జయ భుజాహంకారనిర్వాహకా॥

చ॥ కనదఘలేఖనాకలన గాఢరయప్రకరాంగుళీమిళ । ద్ఘనత రలేఖినుల్ ముఖవిఘాతములై చన చిత్రగుప్తము । ఖ్యనిచయముల్నిరు ద్యమత దాలిచిరట్టిపితృవ్యులెల్లమీా । సునిశితదృక్శిఖిన్ బడగశోకమి కే లనటంచుమానితిన్॥

క॥ తనకర్మముతనకనుభవ । మెనయకపోదెంతవారికేనియునే నీ।యనుమానమువాసితినో। యనఘానన్నాదరించియనుపుమాగరుణన్॥

క॥ అనిపొగడగగపిలాహ్వయ । వనజాక్షుడపాంగవీక్షవానింగ ని యో । జనపాలతనయకులపావనుడవుభక్త్యాగ్రణివిశుభమునీకేసగున్॥

ఉ॥ రక్కసులుద్భవించిరి ధరాస్థలిసాగరులై జగంబులన్। జిక్కు

లవెట్టిసాధులకు సేగిఘటింపగజేయనింద్రుడీ। జక్కి-నిదెచ్చియిచ్చటిర సణవిడిపోనిటువారువచ్చిమ। ద్దృక్కటినాగ్నికీలలకు దేహములాహు తులిచ్చిరక్కటా॥

చ॥ జగదపకారులీకరణి జావకయుండినసాధుకోటికిణ। దిగులె టుదీరుసర్వజగతీస్థలినేగతిసేమమూరుసీ। వగపికమానుమయ్య సుంవా హిందినేకముసోకిగాకవీ।రగపరిపంధిపీటెసుఖమానరుసూనరపాలబాలకా॥

క॥ నీతాతధృతి౽తభవా। నీతాతముఖంబుకడమ నిండించుని కణ। పీతింగొనిమోగుమునీ। పీతిన్నిముత్కదా_ప్తి నెడపకువత్సా॥

గీ॥ గరుడగంధర్వముఖ్యాంశకలితమూర్తుణ। లందొకండ్రైనక పిలుండిట్లనినపిదప। గరుడగంధర్వముఖ్యఖేచరులువిరుల। సోనమునిన్నృ పసుతులపైజొనిపిరలరి॥

సీ॥ జఠరానలునకునిషాదాళిజాలకఘులి గజంబులగొన్నబలవిరుము తుండు। నిదివహయుధముగూడదువంచనము సేయ ననిపవికీకవైచినఘ నుండు। త్రోటిపుటంబుచేదోయధిజలముదాల్చి సుధాంతికాగ్నినాచ్చి ననమర్థు। డలఘుఘోరాహిస్ఫటాంచలంబులు ద్రొక్కియమృతంబు కొన్నసమరవిజయు। డగుఖగప్రభు డరుదెంచెనగరుదరుణ। కిరణగణ ములచేదిగంతరములింగి। లికపుగ్రొంజిగిగానింప లేఖపీధి। దలనెలవె లుంగునెరపన_త్తపసికడకు॥

క॥ అరుదెంచికపిలదేవుని। చరణంబులకెరగినిల్వ నంయమనివి హాగే। శ్వరుతోడనిట్టులనియెను। ధురభవ్యామృత మరందతుల్యోక్తు తులణ॥

ఉ॥ ఈతనిచి_త్తసంశయము తెల్లనుబాపివితానవాజితో। సిరి నేగవీడ్కొలుపు మీనగరాధ్వర మింకపూర్ణమౌ। గాతవృధానుకీ ర్తుణశిఖావదు దగ్రతరార్చికిందను। వ్రాతములిచ్చిరామునుజ వర్యని సూనులుదుర్విధానులై॥

క॥ నావినిఖగరాజావసు। ధావిభునందనునిజూచి తజ్జనుతా

గం । గావారిభూతిగలియక । నీవారికివిఘటింపనేరదుసుమ్మీ॥

క॥ అనవిని రాజకుమారకు । డనియెన్ దివిజాపగా సమావిర్భావ
మున్ । వననిధులు నిజజలత్వము । గనుటకు గారణము దెల్పగదె ఘనశైలా॥

గీ॥ తండ్రులకు నుదిలోదవిధానమాచ । రింపనూహించి వెదకి వా
రిగన లేక । వంతగుందుచునుంటి నావంతకరుణ । నానతిగ్రహించి తత్క
థనానతిమ్ము॥

మ॥ అనినన్ శౌరిశతాంగుడిట్లనియె మున్న జ్జాతుడింద్రావనం ।
బునకై యాచనకాధ్యుడై మును పదంబుల్మూడునై రోచనిన్ । దనకిమ్మా
ధరనంచు వేడనతడీ ధాత్రీతలంబెల్ల గ్రక్కునగో విందుడు గొల్చె నొక్కడు
గుగా గోత్రేశపుత్రాగ్రణీ॥

ఉ॥ మిన్నడుగొండు జేయుతరి మిక్కుటమైయది సత్యలోకపుం ।
దెన్నునకడ్డమైనవిధి దేవుడుభక్తితదంఘ్రిపాద్యమీ। గన్న దియైమరుత్ప
రికగడ్డగనిల్చిబొగడ్డకెక్కెవి । ద్వన్నుతగంగనాగను సదానదదున్న
మదచ్ఛభంగయై॥

ఉ॥ రెండవభానుడో యనధరిత్రి ప్రియవ్రతుడేగు చోరథా। ఖండత
రారినేమి మొనగాడిన చోటులుగా వెయీమహా । కాండధు లేడుదత్కన
దగాధజలంబులగాల కేయులు । ద్దండపరాక్రముల్ ద్రుహిణదత్తవరస్మ
యులుండు రేపునన్॥

క॥ ఆయని వేకులుపగలీ । తోయధిలోడాగితటముదొరసినిశలు
ఘో । రాయుధములమునిపాళిక । పాయంబులు సేయుదురు గృపావిర
హితులై॥

ఉ॥ ఆకథయెట్టిదన్నవిను మాదియుగంబునగాలకేయులు । స్వ
కరమూర్తివృత్రుడును బేర్చిమరుత్పతిదొట్టి వేల్పులన్ । నాకముజేర
నీకగహనంబులకుందరుమంగృపామతిన్ । జేకొని కావుమంచు సరసీరుహ
సంభవుజేరిరాదటన్॥

క॥ వారజునిపొగడికరుణా । పారీణసురాహితులను బరిమార్చు

విధం । చేరితియొవ్వృత్రాసురమారణమెట్లగునో దెల్పుమాయనబలికెన్ ॥

చ॥ సరసవరస్వతీతటనిశాంతుడు శాంతుడిలన్ దధీచినా । బరగి నమానికల్పముల పారములాతనికయ్యెనాకళా । కరుకడ కేగికీకసనికా యము వేడిననిచ్చువైరిభీ । కరములగుందదస్థులుజగంబునవజ్రముఖాయు ధంబులై ॥

క॥ అందుశితవజ్రధారన్ । మ్రందించునవ్వృత్రుసీయమరపతియు నవా । రందరుజనిరిదధీచిగ , నందామరసభవుశాసనంబుననెమ్మిన్ ॥

క॥ డాసినమస్కారంబులు । జేసికడుంబొగడమౌని శేఖరుడుగ్ర పా । భాసురమతియైయాగ । గ్రాసులమీరాక కేమి కారణమనినన్ ॥

శా॥ లోకారాధ్యశచీట్పురస్కృతసురస్తోత్రంబులై వచ్చిరాలో కింపన్నిముదేవతాహితము నాలోచించిమీకీకసా । నీకంబుల్ దయసే యుడన్నమది నెంతేసంతసంబంద్ధీ । రాకల్పుండు తపోధనుండువిడిచెం బ్రాణప్రతానింబిలన్ ॥

గీ॥ ఆతనియస్థినితతులమరులు జేకొని , రాయుధములుగాగనం దునుజ్వ । లంపుటెముకత్వష్ట్రియనుశిల్పిధారాళ । తంబుగానొనర్చెశం బముద్వి ॥

క॥ ఆదంభోళింగొనివృ । త్రాదిత్యవిరోధినార్చెనమరపతిజయ । శ్రీదనరకాలకేయుల । పైదేవానీకమడరె పార్థివతనయా ॥

మ॥ వరదివ్యాయుధపాళిదాచిమరుద్వారంబుబీరంబుతో । దరు మంగయ్యపునేలబాసియధికత్రాసాత్ములయియర్ణవాం । తరదేశంబునగా లకేయమనుజాదశ్రేణివేడాగియు । ర్వరకున్రేలరుదెంచిద్రుంచిరిజనవ్రా తంబులంగ్రూరతన్ ॥

సీ॥ విద్యాతపశ్శీలవిలసిల్లువిప్రకుంజరులకారణమునజగములెల్ల । ననపాయముగసౌఖ్యమనుభవించుచునుండు నట్టివారినిరోసియార్చిలోక । ములకపాయమొనర్చి వెలయుదమనికాలకేయాసురులుపగలేయుదధిని । డాగిరాత్రులుధరాభాగంబునకుబిట్టు జనివశిష్టాశ్రమంబుననునాట ।

తోంబదేన్వురచవనువనంబులోన। నూర్వురనుభరద్వాజుచేర్వనిమవ।
దుంద్రబారులఘునకోవిదులనుమిగి। భానవాల్గొరలనుభీతిబరచుచున్న॥

క॥ జన్నము మొదలగుసద్విధు। లన్నియునున్న యగుచెరిగియ
మరాధీశుః। మున్నిడుకొని వైకుంఠపు। దెన్నునబడిననిరిసకలదిక్పా
లాదుల్॥

గీ॥ ఏగివైకుంఠనగరిసర్వేశుగరుడ। రథునివైకుంఠువిష్ణునీరజద
ళాక్షు। దైత్యభంజనుగాంచి కృతప్రణామ। లగుచునుతియించి రిట్లని
యఖిలసురలు॥

మ॥ అనితుఖ్యాకరములయ్యోమాత్రిపుర దైత్యశ్రేణులందుంచు
నా। డనలాలోకునకంచునోనిశి చరాహంకారవిచ్ఛేదివై। జనుసీయూ
ర్పులటంచునోకడలి డించంబ్రాగ్వచఃపాళిద। ద్దనుజానుచ్చటతో వెలా
ర్చవెముకుందాఘోంమిానాకృతిః॥

మ॥ నగమన్బంగరమిాపృధిపునము మున్నాటించియాడించిచి।
త్రగతిఃరత్నగజాశ్వధేన్వమృతపూరశ్రీసుఖంబుల్వదా। న్యగరిష్ఠుండు
నదీశుడీబడసితో నాస్తాశితోనుర్వరః। దగదేదానరిగానికీనరణి సుత్రా
మాదిలేఖావనా॥

సీ॥ ఘననిజామలకీతిః కలధౌతదండాగ్ర కలితవాసవనీల గుళిక
యనగ। కనకలోచనుగుండెకాయవీల్పగదవులోకనుకాలమాంసపుదు
నుకయనగ। పాటితరత్నగర్భాగర్భదేశ సంగ్రస్తమైననరాకుము స్తయు
నగ। దంష్ట్రాప్రదేశమందారశాఖాంచలంబున వెలుంగుమిళిందపోతము
నగ। ప్రళయవారాశిమగ్నోర్వరావలయము। గోరనిడియెత్తవే ఘోర
ఘుర్ఘురోరు। రావదీర్ణాబ్జజాండకరండతలుడ। వగుచుమిాంభవరాహా నా
గారివాహ॥

ఉ॥ కన్నకుమారుజంప సమకట్టిననోకులరేడునీనఖా। భ్యున్న
తిచేనడంగుటరణోద్ధతిసీవుగతాసుజేయుటే। మున్నె భవన్ముఖజ్వాలనభూ
రిశిఖావళిగ్రాగిపెద్దమా। గన్నిడెగాకకీటకమునైపడిమానవకేసరీహరీ॥

ఉ॥ నీచరణంబు బెంచి ధరణింగొనుచో పదనూపురంబుప్రా । త్రా
చలమయ్యె మింటఁ భవదంఘ్రి గదించిన దేవతాసప । ర్యోచితపుష్పపాళిఁగ
నుదూత్కరముఁ వరపాద్యవారిగా । ద్యోచరవాహినీలహరి దోఁచె వినో
చనజాతమోచనా॥

మ॥ శివుచేతన్విలువిద్య గైకొనుచు బంచెన్రాజహంసాళిము ।
న్నవిరంధ్రింబున నాఁటితీరి యిపుడా హా రాజహంసాళినే । డవిరంధ్రింబున
బంచుటబ్బురమె యంచాదిత్యులాడంగ రా । జవితానంబున డంప వేద్విజు
డవై సంగ్రామరంగంబునన్॥

సీ॥ అలసుమిత్రానంద నాప్తి నాఁడును నేఁడు కౌశికావనముఁ జక్కఁగ
నొనర్చె । రహిని ధర్మజ్ఞధర్మంబు నాఁడును నేఁడు గుణకౌశలమున నపర్ధనము
వల్పె । రమణీయగోజానురక్తి నాఁడును నేఁడు నలరె శ్రీజనకకులకల్లుఁడగుచు ।
వితతాంబునిధిభంగ విహృతి నాఁడును నేఁడు నతులితకాండసంగతి దనర్చె ।
నాఁడు నేఁడచ్యుతసమాఖ్య వీడదయ్యె । నాఁడు నేఁడును విక్రమౌన్నతి నటించె ।
క్రీడగావించె దెలిదీవి నాఁడు నేఁడు । గ్రాలె సాకేతమున నంద్రు రామ నిన్ను॥

మ॥ దురహంకారికుభృత్పరంపరభవద్దోశ్శీరదంభోళిని । ష్ఠురవృ
త్తింబడదోన ప్రీతె నవినిస్తుల్యాప్సరోయోషిదు । త్కరవత్యోరుహాశైల
పత్రతతులంతన్వ్రాలె హా చిత్రమై । బరగుం బోయుని నిన్ను మెచ్చదె మరు
ద్వారంబు నీలాంబరా॥

మ॥ బలవత్కంసముఖక్షపాచరతకుత్రవాతంబులన్విక్రమ । జ్వాల
నార్చింబాలియించి నిర్మలదయాసారప్లుతిం గీర్తియ । న్గలమాలింగడగ
ట్టుదాక బెరుగంగా జేసితచష్టికా । స్థలిగట్టించ వెశాక్వరాసురునిశీర్షంబైం
ద్రిసూత్రాగ్రణి॥

శా॥ తేరాలూరుపులశ్వముల్పరమునీ దేహంబుగావించి కా । మా
రిన్బార్విజయాప్తికన్పి మును బుద్ధాకారివై నీసుతుం । డై రాజిల్లురతీశుతో
డుగొనితద్వాత్వంగనాశీలచ । ర్యారూపాలఘుసాలతల్లజము వ్రయ్యం జే
యవే కేశవా॥

మ॥ హరిధారాదళితక్షమావలయ నిర్యత్పాంసుసంఘాతసం। భరితాంభోజభవాండకోటరమిళ ద్గాఢాంధకారచ్ఛటాం। తరసందీప్త కఠోరతావకభుజా దర్పాగ్నికీలానము। త్కరతప్తోగ్రతురుష్కరాట్బల భరేఖాకల్కి రక్షింపవే॥

సీ॥ అధ్వరంబునకుమున్నంతరాయములూన్చు యజ్ఞఘ్నదైత్య గీటడచినాడ। వండజాతములుజరాయుజంబులుస్వేదజములు ద్భిజముల ననమరునాల్గు। చందంబులగుహుతచయములరక్షింపుచున్న లోకావ నునిన్ను వేడి। విన్నపంబొక్కటి వినుపింతుమికవిష్ట పోపద్రవమువిను మురగశాయి। కాలకేయులధికకాయులుపగలెల్ల। వారిదుర్గబలముప లనజలధి। నుండిరేలువెడలి చండాట్టహాసులై। బ్రాహ్మణులవధింపపా లువడిరి॥

ఉ॥ ఎట్టిదురాత్ములైన మరియేయుగవేళలనేనివిప్రులం। బట్టివ ధింతురేయకట బ్రాహ్మణహింసవినంగనయ్యెనీ। పట్టునసాధులైనద్విజ పాళికికీడుఘటింపధాత్రిదా। బిట్టుగగాసియయ్యెగడుభీతివహించెజగంబు లన్నియుఁ॥

ఉ॥ ఆవిధమెట్టులన్నసకలాగమముల్ ద్విజకోటిదాల్చిన। ద్భావ ముతోతదుక్తసుకృతక్రియలొందుట జేసిహవ్యక। వ్యావళిదేవతల్పిత రులందరుదృప్తివహింత్రుదానసా। ఖ్యాపహమైజగత్సముదయంబలరుఁ ముచికుందరక్షకా॥

క॥ కావునవిప్రోపద్రవ। మీవునివారణమొనర్చి యెల్లజగము లఁ।గావుమునేడుకృపామతి। నావుడుహరియాసుధాశనచ్ఛటననియెఁ॥

స్రగ్ధరా॥ కాలాంగుల్గాలకల్పుల్గఠినహృదయుల క్కాలకేయక్ష పాటుల్। జ్వాలావధ్భూరిశౌర్యుల్జలనిధిసదనుల్వారినోర్వంగరాదు।త్రా లాంభోదుర్గమధ్యస్థలచరులగుటఁదచ్చరద్యంబువుల్ని। ర్మూలంబైపో యినన్వేబాలియుదురవనింబూర్వగీర్వాణకోటుల్॥

మ॥ ఘనవీర్యోన్నతమూర్తిఁకుంభభవుడా కల్లోలినీస్వామిజీవన

మొక్కుమ్మడి ద్రావనో పునతనిం బ్రాధీకాంపుడియన్న దే! వనికాయంబపు జేగు దెంచినతులవ్యాతాపిభుజ్మానినా । ధునకర్పించినలించిరామరధు నీతుంగోర్మిగంగాభళీ॥

సీ॥ భోగివైవిలసిల్లు బూరుతితొమహు భోగిగాభూతలంబునను నుపవె । జీమూతపధమాని చెన్ను మీరినవింధ్య జీమూతమునడంగ జేసి మనవె । పుణ్యజనులనార్చిపొట్టనిం చెడిఘోర పుణ్యజనులమ్రింగిపొల్పు గనవె । కమలాధిపనుతాశగరము ప్రకాశించికమలాళికిడవె నిష్కలుష వృత్తి । నిగమనంతానములకుర్వినీముఖంబు । నిగమమైయుండనెగడవె నిర్మలాత్మ । నీమహిమవర్ణనము సేయనేర్తుమేమ । హన్ననాధసుధమిణాణీప్రాణనాధ॥

క॥ అనియమరులెల్ల దనుబొగ । డినగాంచిమునీశ్వరుం డడిగెవారలనే । పనికైవచ్చితిదిచ్చటి । కనుచు ప్రియాళుడయి గడునయప్రచురోక్తిన్॥

మ॥ అమృతాంధశ్చటగాలకేయకృత లోకాపత్ప్రపంచంబశే । షమెరింగించియుదీనిబాపగహ్రాదజ్ఞాతంబునందూహమీ । రమరింతేని మునీంద్రతుంగతర భంగారావసంఘాతసాం । ద్రముసంద్రంబికద్రావిదుర్భరజగత్సంతాపముల్మాన్పమీ॥

క॥ జలదుర్గంబుడిప్రోయిన । వెలువడుదురుకాలకేయ వీరాదికదై । త్యులువారింబొరగొందుము । గలనన్ దివ్యాయుధ ప్రకాండప్రహతిన్॥

గీ॥ అనినవింధ్యవిమతుడట్లు సేయుదునని । యమరవరులకెల్లహర్షమూర । బల్కివచ్చెఖచరపన్నగామరయుతు । గరుడముఖులతోడకడలికడకు॥

సీ॥ దీర్ఘకల్లోలాపదేశహస్తంబులువిడిబడిపలుమారువిచ్చివిచ్చి! తటదేశకలితావదాతడిండీరబృందచ్ఛద్మమునబిట్టునవ్వినవ్వి । వల్గచ్ఛరులకులవ్యాజంబుచేనిరంకుశలీల నాల్కలుగ్రోసిగ్రోసి । పటుతరారావ

దంభప్రచారోద్వృత్తిచేనట్టహాసంబుచేసిచేసి । చివరనిరుదిక్కులకుసా
రెజెప్పిజెప్పి । నుల్లనెపమునవక్రతజూపిజూపి , వాహినీశ్వరుడవ్వింధ్య
వైరినాత్మ । నరకునోనరుబ్బెజడులకీసరణితగదె॥

క॥ రంగత్తరంగములచే । నింగినొరయుచున్నవార్ధినియుదిాం
ద్రుడుచే । ర్వంగనిపలికెజడధీ! పొంగకునీత్రుళ్లడంచిపుత్తునిజముగన్॥

ఉ॥ బాడబతీక్షణంబుబహుభంగుల మజ్జలమార్పలేకదా। వ్రీడ
వహించిలోగె యరరేయనిత్రుళ్లెదవేమొ యిప్పుడీ । బాడబ తీక్షణంబి
కకబంధమశేషము బాపినిన్నుపె । న్బీదుగజేయుజూడుమని భీమముఖం
బతడూనెనుగ్రతన్ ॥

క ॥ ఈచాడ్పునమొగముగ్రత । వాచంయమిదెరచినకలవార్ధిన్
జలంబుల్ । వీచీసంఘుంబులతో వై చెన్నిజగర్భమునసుపర్వాలువ్రెగడన్॥

గీ॥ వదనమొగిబెంచి మున్నీటివారినెల్ల । నానజాలకతిరుగునా
యనఘునుండె । వదనమొగిబెంచిమున్నీటివారినెల్ల । నానెఘనుడీతడే
యనిరమరులెల్ల॥

శా॥ యాదఃపాళులుగాలకేయముఖ దైత్యశ్రేణివేదోచెశూ ।
న్యోదాంభోనిధియందురక్కసుల నత్యుగ్రోద్ధతిందాకెన । య్యాదిత్యప్ర
కరంబుగ్రొమ్మెరుగులన్యోన్యాయుధశ్రేణులం । బ్రాదుర్భావమునొందిచీ
కటుల నాపాదించెవిశోవ్వ్రెక్తిన్ ॥

శా॥ ఆమెంబోయెదదుగ్రసంగరపు చర్యల్ జెప్పనేలయ్యదై ।
తేయానీకినిలోనకొందరు మరుద్దివ్యాయుధశ్రేణిచే । గాయంబుల్ దెగిగీ
టణంగిరి కడుంగంపించివేకొందరా । హాయంచున్పణిధాత్రిడాగిరిగతా
హంకారులయిరాసుతా॥

క॥ చటులయుగాంతాగ్నిక్రియ । ఘటజాతుడుగ్రోలెనీనకలవా
ర్ధిన జలం।బిటుగోత్రాదేవికిని। ప్పటవర్తనమెనసెననిసు పర్వశ్రేణుల్॥

మ॥ యతిమూర్ధన్యు నగస్త్యువారుగనియీా యాదోనిధానంబు
పం । తతసీవాకృతసత్వమైవెలయుగానర్రి క్షమాటొప్పనే । మతియం

దక్కటికంబునిక్రియ యఖిలాంభశ్శ్వారిసంఘాతసే । వితమానట్లుగ నేతదబ్ధి
కిడుమున్వన్నిరపూరౌఘముల్॥

క॥ అనవుడుమునిపల్కెసుధా । శనలారమదీయజఠరచటులా
నలుచే । నినికెరుదన్వన్నీరమ । వనిదానింగ్రమ్మరంగబడయగ నేరన్॥

మ॥ అనిపల్కెన్విని దేవతానికర మయ్యబ్జాసనుం జేరియో । య
నఘా దైత్యులొనర్చు రాయిడికి కుంభావిర్భవున్వేడి జీ । వనపానంబొనరిం
ప జేసితిమహో వారాసిబీడయ్యెన । త్వనికాయాశ్రయమాటదానిమగు
డన్వాసస్ఫూర్తిన్ గావింపుమా॥

మ॥ అనివాక్రువ్వగశాకశావతిమగండాదిత్యులంగాంచిపా । వను
లారావనరాశికింజలముజేర్పన్నారిదుపర్యాయవే । శనయోధ్యాపురిలో భ
గీరథన్రుపాలుప్రాణిబాల్పాదునా । యనదాసాగరునన్బవిత్రులనుజేయన్స
త్తపంబూనెడన్॥

క॥ చన్నతనవారిఁబూడిదె । దిన్నెలపైబాకధరకుదెచ్చునతండా
మిన్నేటనిమున్నిటికి । జెన్నారున్నాడెసీరు చింతవలదికన్॥

క॥ అనిపల్కియాపితామహు । డనిపెన్నచనాంధులనుధరాధిప
సుతతే । జనిగానినీదుపితామహు । మనికికిజరుమనినయాంశుమంతుమ
బ్రీతిన్॥

గీ॥ గరుడునకుమ్రొక్కివీడ్కొని ఘనతరాశ్వ । సహితుడైసర్వ
రథినీవిసరములండ । బాయకేతేరసగరభూపాలుపాలి । కరిగిజరిగినవిధ
ములాయనకుజెప్పె॥

క॥ అనిదెల్పినశౌనకముఖ । మునులందరమందహర్షమునసత్య
వతీ । తనయాంతేవాసింబా । వనగుణవనరాశినవలివర్తనమునగన్॥

శా॥ మంథానాచలధీరధీరజనసన్మానానుకంపోజ్జ్వల । త్సంధానం
దవిచారచారణగణోద్యద్వక్త్రనిర్యన్నుతి । గంధారావవిహారహారదర
హీరగ్రావప్రశ్రీయశ । స్సంధానైకదిశారవారదసరోజాతాయతాలోకనా॥
క॥ కల్పసదృశవితరణాసం । కల్పభవజనకనిరస్తకల్మషసుగుణా॥

కల్మషమహేంధానశిఖా । కల్పసమగ్రప్రతాపకమ్రాలాపా॥

ధృతివృత్తము ॥ మురాదిరిపుభంజనా మునిహృదంబురుడ్రంజనా । సరోజదళలోచనా సగసగక్షణాలోచనా । చిరంతనవచశ్చరాచిరతగాదరక్షేచరా । కరీంద్రభయపాకహాక విజనామరానోకహా॥

గద్య॥ ఇది శ్రీమన్మేధా దక్షిణామూర్త్యష్టమూర్తిః దాక్షిణ్యానులబ్ధ కవితాసార సుభద్రాంబికా పిచ్చయామాత్యకుమార తురగాన్వయ పయస్సాగరాభోగతా రాజార వేంకట కవిధీర ప్రణీతంబైన నిర్వచన భగీరథోపాఖ్యానంబను మహాప్రబంధంబునందు తృతీయాశ్వాసము.

శ్రీవాసుదేవాయనమః.

శ్రీకరభీమాన్వయనీ । రాకరశశిరామదాసహర్షోదన్వ । ద్రాకాశశాంకమండల । శోకాప్తాంతరవిహారిగుడిపూడిహరీ॥

గీ॥ అవధరింపుము శౌనకాద్యఖిలమునుల । గాంచిసూతుండుపల్కెసాగరులుకపిల । జటిలచటులదృగింధాననటితహేతి । పటలినీరాట్టాతతోపాత్రకుండు॥

చ॥ పలికివచించె వెండియు నృపాలపురందరదేవహూతిగా । డలికొమరుం బ్రసన్ననిగ దేల్చితిసంస్తవమాచరించిని । ర్మలహృదయుండవైతురగ రాజము జేకొనిపొమ్ముజన్నము । జ్వలమతినాచరించును రసావిభుడంచతడాడెపంచినన్॥

శా॥ రానూహింపగవచ్చెనచ్చటికిగీర్వాణాభినంద్యుండహో । ప్రాణద్రోహిఖగేశ్వరుండతనితో నావాానినన్జూపిదు । ర్మానుల్వీనిపితృవ్యులందరుమదుగ్రక్రోధబహిశ్శిఖన్ । మేనువ్వైచుటకాత్మగుందునితనిన్ నీవాదరించన్దగున్॥

క॥ అనిపల్కిననను గనియా । యనయని యేనీపితృవ్యులందరు దివికిన్ । జనరీబూడిదెదిన్నెల । ననిమిషనదిముంపదేని యవనీశసుతా॥

ఉ॥ కానతపంబుసల్పి త్రిజగన్నుతయాపతగాధిపాశ్వక । న్యాన దినీధరిత్రి గదియంగనొనర్చి భవత్పితృవ్యసం। తానశరీరభస్మపువితానము ముంపగజేసివారినీ । వానగభేదవీటికి రయంబునబంపుమటంచుపిమ్మటన్॥

క॥ కల్లోలమాలికంబువు। కల్లగజన్నట్టివిధము గంగామహిమం॥ బెల్లవివరించిపంపిన । మెల్లనవార్వంబుతోడమీానన్నిధికిన్॥

క॥ చనుదెంచితి నని చెప్పిన । జననాథుడగాధదుఃఖసాగరవీచి। స్మనిగిమహామూర్ఛాబం । ధనుడై తుదిదెలసి యలసితానిట్లడలెన్॥

ఉ॥ అక్కటజక్కిదొంగయితడౌననియాముని మీాదికేగి। యామె క్కినసేతలూన్పమదినించుక సైపకరోషవహ్నికిన్ । గ్రక్కనబట్టెనాహుతులగాదమునందరథాత్రిప్రాణముల్ । దక్కెనెబానవాల్దొరల దాకిన దుష్టుల కేమిసేయుదున్॥

చ॥ తొలుతటిపట్టిదుష్టుడని దూరధరిత్రికి ద్రోచియీాసుతా। వళి గొలువన్ ప్రభుత్వవిభవంబువహించి మహాశ్వమేధము । జ్వలమతిసేయు చోనవన వాజిదొలంగినదానికైహళా । హళిజసకూలిరారకపిలార్యదృగగ్నిశిఖాచయంబులన్॥

సీ॥ సప్తతంతుహయంబుసాగిపోవగఖలుం। డెవ్వడోదాహరియిం పనేల । హరియించితేనేమి యయ్యశ్వచోరకుం డున్నతావెరుగరాకుం డనేల । గనరామికేమితస్కరుడాహుమాయిని కపిలార్యుచెంగటగట్టనేల । గట్టిననేమాయె గట్టలుకమత్సుతుల్ తపసిముచ్చనిబిట్టుదవులనేల । దవిలితేనేమితగుశిక్షతాపసుండు । సలుపకందరిసిజనేత్రజనితదహన। శిఖకుశలభవ్రజములుగాజేయనేల । దప్పనేవిధివిధికైనధాత్రిలోన॥

చ॥ భృగుకరుణానులబ్ధసుతబృందము పస్మయిపోయెనెట్టులీ । జగతిభరింతుప్రాణములు సాహసవృత్తికిజొచ్చిమానిచే । డెగిరతటాడు ఠాగ్రహద్ధతింగడు గ్రొవ్వినహానిరాదె । పన్నగవిభుశాయికేనిదృహిణ

ప్రమథేశులకేని బిట్టుగన్॥

ఉ॥ రాయనునామనంబినుము రాయనుఁబ్రీలదువంతమ్రిందినా । రాయనుమానికింత కనరాయనునన్ను శుగబ్ధిఁద్రోచినా । రాయనునేఁడి కుక్కభళి రాయనుబాసితి రేతనూజులా । రాయనుజేసి తేయిటు హరాయ నునెక్కడ జొత్తు రాయనన్॥

క॥ అనివిలపింపగగనుగొని । దనకులగురుఁడిట్టులనియె ధాత్రీశ్వ రసీ । వనిశంబువగచిప్రియనం । దనులంబ్రతికించెదేవ నరుఁడిదిమేలే॥

క॥ వగపాకకొన్నాళ్లసుఖం । బుగనుండుటకొన్ని నాళ్లు భువిజీ వునకున్ । నెగడుశలకాలమేకం । బుగనుండునె వేధకైన భూపాలమణీ॥

ఉ॥ కౌశికువక్రిబోధవిని గాథరుషన్ తనుజాళినందఱిన్ । దాశ రుద్రైవధించెపసుధాస్థలిమిత్ర సఖుండుమన్ననో । దేశమునందుశోకముగ డించియు జేసినదేమిభూమిభృ । త్కౌశికవంతపేడ్కొని వఃఘంబుసమా ప్తమొనర్పు మొప్పగన్॥

గీ॥ ఇటువశిష్ఠుఁడాడనిలరేఁడుశోకంబు । మాని మ్రొక్కి శేషమఖ ముపూర్ణన్ । ముగనొనర్తుమానిముఖ్యతద్యత్నసం । శీలివగుముబుత్వి గాళిగూడి॥

క॥ అనవుడువశిష్ఠసంయమి । యనఘుత్విక్కాళిగూడియజ్ఞము స్వాహా । స్వనపూర్వకాహుతులతో । దనరించుచునుండె శిఖలుదహ నంబీనన్॥

క॥ అంకురితముపిమ్మటనువి । శంకటశిఖలాకసమున సంధిలగ ప్రవర్గ్యాం । కితుఁడైవహ్నిశుభా । లంకారప్రభనెసగెకళాధరుపెన్నన్॥

సీ॥ నవ్యసుధాసమానపుటోగిరపు ముద్దపెనువరానేయంగదినె డువారు । ధాన్యద్రవిణరమాధాములయిలేమికల్లాలినిల్వోడలించి దోలు వారు । మణిమయాభరణకోమలదుకూలములచే పూటకొక్కొకచెన్ను బూనువారు । రహిపుత్రపౌత్రపరంపరాయితవృత్తు లెనసిసంతసము వ హించువారు । స్వకమనోరథమునకంటె శతసహస్రి । భూరిఫలములు

గాని రాజు బాగడువాఁడు । గాని గానంగరాదా మఖంబునందు । మందున
కునైన ఫలహీనమానవ్వుండు॥

మ॥ వసుధానిర్జరులోకకోటి భుజియింపన్ ఖంగుమన్నోఁగ్రితబి ।
బైసగన్ జేసెడిగంటనాదెటను లేకేపారెనయ్యాశ్వమేధసవా । హస్సను
దాయమందుగడుజిత్రస్ఫూర్తిన్ దద్భూమిపా । లసహస్రాత్మునికల్మియింత
యని తెల్పన్ శక్యమే యేరికిన్॥

శా॥ సాంగామ్నాయవిదుల్ సమగ్రకవితా సంగీతసాహిత్యవి ।
ద్యాంగీకారులు శంకరాచ్యుత సపర్యాలోలురార్యస్ఫుటా । సంగుల్గానిక
శ్లాఘిహీనులమతుల్ పస్వేతసుల్తత్సభా । రంగోద్భాసి పదస్యులం దెసగ
రారాయెంతశోధించినన్॥

క॥ కనకక్షేత్రికాభిరామం । బనఘాష్టాదశకరమిత మగుచు జతు
ష్కీ । త్యసిధాన బైతురగస । వనవేదిక దసరెగరుడపతంగాకృతియై॥

సీ॥ విధ్యుక్తసరణిని మేధ్యాశ్వబంధన బంధురంబైన యూపంబు
చుట్టు । పాలాశములు సుబైల్వంబులు మరియు ఖాదిరములు నాఁటేసి దేవ
దారు । మయములు రెండు శ్లేష్మాతకంబొండు యూపము లిర్వదొక్కటివ
రుసనిల్పి । వానికలంకారభావంబుగా పెక్కు భర్మ యూపంబులు పాదు
కొల్పి । జలచరశతంబునొగిచతుశ్చరణశతము । పక్షిశతమునుమున్నూ
రుపశువులూన్చి । తద్విశసనంబు విదపద త్రడినడంచి । తరసములుదీసి
బుత్విగ్వితానముపుడు॥

సీ॥ తత్తత్సుపక్వహింతస్ఫారమైన యాహుతులుగానించుచో
నతిగుణాఢ్య । యగుసుకేశినిచేతనర్హంబులగు హుతంబులుసల్ప జేసిమి
గిలినయువయ । వ్రాత్కారంబులను యథోక్త హుతంబులు గావించియతా
హరోముగంధలహరి । నాసికాసంతర్పణము జేసి తదనంతరమునన రుంధ
తీకమలగంధి । కేడశేషసదస్యుల గూడితార । నిస్వనాశీర్వచశ్రేణినెర
పియబ్బ । ధావగాహనమునుకువివనాచరింప । జేయనొప్పారి యమ్మ
హీనాయకుండు॥

శా॥ దీనారంబులుకోటికోటులఖి లర్థివ్రాతకావళికర్పించిని । క్ష్మాన గ్రామకదంబకంబులు బుధశ్రేణుల్గానం జేసిన । ర్వ్యానగ్రామణులంసమా దృతులతో నిద్ధాంబరాకల్పవంతానశ్రీ । నలరించినిమ్మలగుణా తంద్రు న్వశిష్టవ్రతిన్॥

గీ॥ కాంచితత్పదములు గడిగియానీరు త్త । మాంగసీమనిడుచు మానవేంద్రు । డపుడు ధారవోసెనతనిక శేషగో । త్రాతలంబుభక్తి తరగలెత్త॥

చ॥ పలికెనరుంధతీవిభుడు పార్థివపుగన్గొని రాజముఖ్యనీ । యల ఘుభుజాగ్రపీఠిని సమగ్రసుఖోన్నతి నుండుకుంభిని । లలనకుశర్మసంపద గలా దెభళీమదధీనమైనది । కుర్కలిడకగొమ్ముకోటిశతకోటి వరాలిడివా ధిన్ మేఖలన్॥

గీ॥ తపసియడిగినట్టి ధనమునకిబ్బడి । నిష్కకోటులొసగినీరజా ప్త । వంశజుండుసకల వసుమతీచక్రంబు । గొనియెనఖిలనృపతికులము లెన్న॥

ఉ॥ పిమ్మటబాసవాల్గొరల విశ్వనృపాలురమిత్రబంధులో । కమ్ము లవీడుకొల్పిబలగమ్ములుదేశికుడున్ సమస్తసై । న్యమ్ములువిప్రమంత్రిజన దాసకదంబము వెంటరాగ వే । గమ్మునజేరెప్రోలురిపు ఘస్మరుడాయిల శేడశోకుడై॥

మ॥ పరిదిఙ్వేష్టితవిశ్వధాత్రిస్వ భుజాచక్రంబునందుంచివా । స రరాజాన్వయుడామయార్తివిర సత్పామ్రప్రముఖ్యాపదుత్కర । శూన్యం బుగ రాజ్యమేలుచునుపుత్రశ్రేణికానాకసా । ఖ్యరమంగూర్పదలంచిచే సెతప మాకాశాపగాధ్యాసియై॥

క॥ త్రింశత్సహస్రవర్షము । లంశుమదన్వయుడు సగరుడమరన దినిసి । సంశయముగ దేవనపాభ్రింశమతిందపము సేయఫలితముగామిన్॥

చ॥ వగచుచునింద్రుజేరె దరువాతనిలావలయాంబశేషమా । స గరనృపాలపౌత్రకుడు సాహసధుర్యుడు నీతిశాస్త్రపా । రగుడలయుంశు

మంతుడు విరాజిలజేసె భుజంబునఁ గరా । గ్రగకరవాలధారరిపుకాండ దురాగ్రహపంకమూడ్చుచున్॥

క॥ ధరనంశుమంతుడేలుచు । పరలోకసుఖము పితృవ్యవారము వఱుజే । కురజేయుదప మొనర్చెన్ । సురనిమ్నగనాత్మనిడివిశుద్ధవ్రతుడై॥

క॥ తపఠేతరనియమంబున । జపమొడపక సేయుఫలమొనగద య్యోజనా । ధిపుడిలముప్పదివేలేం । డ్లపరిమితనియాప్తినేలియరిగెఁ దివికిన్॥

క॥ ధారాధరవాహనవర । ధారాధరచంద్రచంద్ర ధవళయశస్సం । చారాఖిలలోకుఁడుసువి । చారుండుదిలీపకుం డెసగు దత్సుతుఁడై॥

మ॥ సురలోకచ్ఛలభూరిహర్మ్యమున కస్తోకోద్ధతిన్ శాత్రవా । త్కరమాత్తోగ్రకృపాణదంభఘన సుత్రామాశ్మనిశ్రేణికా। సరణిందా రగధీరుఁడై పరిదధీశప్రావృతోర్వీధురా । ధరుడై గ్రాలెదిలీపుడంశు మద నంతాకాంతజుండాదటన్॥

క॥ తాతయుతంత్రిడియుబలెగం । గాతటినింగూర్చితపముఖండవ్రతుడై । యాతడుపల్పుచుకడురో । గాతురుడయికీర్తిన్ గాయుడయ్యెన్ బిదపన్॥

క॥ ఆరాజాగ్రణిసుతుడుభ । గీరథుడుసమగ్రశౌర్యకీర్తికళా । గోత్రారథుడుఫలితసూరిమ । నోరథుడతఁడేలెనిలజనులుగొనియాడన్॥

సీ॥ యేయనంతేశు మహాయశోధామంబు ధామంబుహారిదగ్రత తినొనర్చు । నేక్షితీశ్వార్యహార్యక్షుస్వభావంబు భావంబురిపుగజావళికిగ లచు । నేతులేతరుదాన కౌతుకాకల్పంబు కల్పంబుకరణిమార్గణులమను చు । నేభవ్యగుణుతనూశోభదానవయమ్ము వానిమానముపడంచు । నత డున్వనిదేశవశితాఖిలాంతరీప । భూపమకుటాగ్రదేశసంస్థాపితోరు। రత్న దీపనికాయనీరాజనోజ్జ్వ । లాంఘ్రిపల్లవుడాదిలీపాత్మజుండు॥

ఉ॥ ఎల్లరుమెచ్చనాతడుమహీతలమేలుచునిట్టులెంచెదా।నుల్లము నందుదేవనదినుర్వికిదేదపమాచరించుచున్ । జెల్లిరితాతలుంగురుడిసీకడ ముట్టనికర్జమయ్యెహా । దొల్లిటిపుణ్యపాపవితతుల్మహిజీవులకేపుజూపవే॥

గీ॥ అసితలంచిగంగ నవనికి దేదపం। బాచరింతుననుచు సకలరా
జ్య ! భరము మంత్రిజనులపైనిల్పి కదలెసె । హారశిఖరికా భగీరథుండు॥

క॥ గ్రామంబులుపల్లెలుమును । ధామంబులుగోనలవనిధరములు
గటక్ । స్తోమంబులుగనుగొనుచున్ । భూమీశసుతుహిమనగిరికి బోవగ
నొకచోన్ ॥

సీ॥ చటులపోత్రిఖరదంష్ట్రాదిరిణ వేణుసవత్తారచయ రంగవల్లి
కోట్లి । యాభీలవ్యాఘ్రకాణ్యా ఖాగ్రతుత్రితకన్య లఘ్వసికుంకుమాలం
కృతంబు । గర్వితర్త్రానోత్యక కలహాసముద్భూత ఘీంకారవాద్య రవాంకి
తంబు । దర్పాంతచాళ సుప్తప్యాఘ్రదుర్వార ఘుటస్వనవాక్యగుంభితం
బు । ప్రకటసహకారతరుఫలగ్రాసమత్త। మారహాయుమాలికాహాతిత్తో
రణంబు । నగుమహాణాయువేశ్మమ్మునల్లురుపెద్ద । కానగనిచొచ్చెజనెనతు
కానకతప ॥

స్రగ్ధరా॥ కనియెన్ భూపాలవంశాగ్రణిస్వజసిత నక్షత్రలోకేశ్వ
రాలో । కనవాంఛోర్ధ్వసుస్థితాంచత్కలని జలధిశంకాకరాపారనీహా ।
రనికాయాభోగశోభాప్రకరధవళితాభ్రప్రదేశున్మరుద్ఘా । తసదద్దర్యగ్ర
జాగ్రత్స్థితని భరవాదారితాశున్ గిరీశున్ ॥

క॥ శృంగారములగుతన్నగ । శృంగారములకతడెక్కె సితతుహి
నాళిన్ । రంగారుకటకపటలి త్రి। రంగారయుచున్విహారరతిజరియించెన్॥

సీ॥ కాయంబుబహువల్మీకములఁగప్పగగాధి కొడుకుతపంబుగై
కొన్నచోటు । ననిలాశికుండయుండుర్ధమీగమకత్త నృపతిజన్ను మొనర్చి
నెగడుచోటు । సర్వమంగళపెండ్లిసమయంబులో ప్రమథానీకములునవ
భయైనచోటు । హరిమహిమంబుబుష్యగ్రణులకు నిడజాతీశ్వరుడుచెప్పి
నట్టిచోటు । పురమజిజడధులునాగ్గటు గెడసిమించు । నాడుమనువుపస్ను
గాటంపుబోడజలచ । కేంద్రమోహచ్యుతుఁడుదాల్చియుడినచోటు । గాం
చుచుభగీరథుఁడు మహాకాంతుఁడపుడు॥

క॥ అక్షైలంబెల్లనుధా । త్రీసుఁడుగుమ్మురుచునొక్కయెడగాంచె

తటీ । దేశద్రుమశాఖాక్రమి । తాశముపజలప్రకాశనుకూలనెదురన్॥

శా॥ తత్కాసారతటోర్వరాలయ మునీంద్రశ్రేణియాధారిణీ । భృత్కంఠీరవపుజాచిరుణాటకము రానేలయ్యమీరాజ్యము । ద్యత్కాళ్యాణసమన్వితం బహితభృత్యామాత్యవర్గంబునం । పత్కాళిందనరారునేనృపులు గొల్వన్ వత్సరేతప్సన్॥

క॥ నాపనిభవదాశీర్వచ । నావిర్భవశుభముచే సుఖాయతినుంటిన్ । మాంవారుకపిలదృక్కీ । లావచ్ఛిఖబడినవిధమిలన్ బ్రదితమెకా॥

క॥ వారిబవిత్రులజేయఁగ । వారిజహితకులుడుసగర భర్తనురనదీ । వారిఁగోరితపంబని । వాఁతగతిజేయుచున్ దివంబునకరిగెన్॥

చ॥ తపమొనరించుచున్ త్రిదశధామముజేరిన మత్పితామహుం । డపగతదోషుడంశుమనిలాధిపుడట్టుల గంగఁగూర్చి । నిష్కపటజపంబుజేసితుదిగానకకీర్తిశరీరుడయ్యెద । న్నృపసుతుడౌదిలీపు డొనరించెనుతాదృశవర్తనంబుగన్॥

గీ॥ మద్గురుండాన్నృపాలుడమ్మనుజవిభుడు । గెడసెరోగంబుచేత నీపుడమినాల్గు । చెరుగులకునన్ను భర్తగా జేసిరంద । రంతనన్నావరించెదురంతచింత॥

ఉ॥ ఎయ్యదియంటి రేనివినుడీజనకుండు బితామహుండు వె । న్దియ్యకతాతతాతమునుదేవతరంగిణిగూర్చి కాయముల్ । డయ్యతపంబొనర్చినఫలత్వముగాంచక వేల్పువీటికోయ్యెయ్య । నజేరిరక్కారతనూద్భవిచింతగదాప్రవర్తిలెన్॥

క॥ ఆచింతదీరనియతిన్ । ఖేచరనదిగూర్చి తపమొగిం జేసిధరి । త్రీచక్రమునకుదెత్తు । సుధీచక్రములారతద్విధిన్ దెల్పుడికన్॥

గీ॥ అనినకార్యసిద్ధిరస్తుతేయనుచునా । శీర్వదించిమునులు సెలవొసంగ । సౌరనదినిగూర్చి జపమొనర్పగడంగె । ధీరచిత్తుడైన భగీరథుండు॥

శా॥ అంగన్యాసముఖాన్వితంబుగ పితానాథోక్తమంత్రము

త్తుంగప్రీతినిముష్వాశిష్టమౌని సాధుస్వేడిహ్యాగ్వ్రధి । దాల్చెంగానన్నరిణా
న్నితద్వ్యధులు బాళిందాపసుల్జెప్ప । మాతంగారిద్రవిణుండు రేడెరిగ శు
ద్ధశ్రీమనోజ్ఞాతుడై॥

సీ॥ ఆరాజు భూరినీహారాతిశైత్య సంభారంబులకు బ్రకంపంబుగొ
నక । నాయుష్ణుండుష్ణకాలాభీలతరతాప ధట్టంబులకుబిట్టతల్లడిలక। నా
జిష్ణుడలఘుతోయధరధారానికాయములకు డెందమందళుకుగొనక। నా
థరాధీశ్వరుండధికోగ్రవాత వేగములకు చలనంబుగనుర నీక । నానరేం
ద్రుండుదుర్మద దాహీనపటలి। కడలకనివావరణసీమయందునిలిచి। గంగ
గూర్చితపమునల్పె కాయలాకు । గములుమూలంబులశనంబుగావిధించి॥

ఉ॥ హాయనముల్ సహస్రదశకాభిదసంఖ్యగనూర్ధ్వబాహుడై।
యాయనఘుండుసల్పితుది నభ్యవహారముమానిస్వేరాదిక్ । బాయని
ప్రేమతో హృదయపద్మమునిందిడి మానిరాజులా । రాయనజేసెదుర్భర
తరంపునపంబొక యేడుదగ్రతన్॥

శా॥ అంతన్నాపరిగ్రమ్మెనల్దెసలఘోరాశన్యనీకంబుల । త్యంతోద
గ్రతవ్రాలెనెల్లెడల నూర్ధ్వాండప్రదేశంబునన్ । ధ్వాంతశ్రేణులునిండె
నుష్ణతిలెనాదంబభ్రసీమన్ భయా। క్రాంతంబయ్యెజగత్కదంబమురిరెన్
కాష్ఠావళుల్బెల్లుగన్॥

శా॥ ఆయుత్పాతములంగనుంగొనిసుధాహారుల్సుధీరక్షుణో। పా
యుందోయజు జేరిఘోరతపమగ్నాత్మన్వాయుండు దా। జేయంజొచ్చెదు
పారశైలముననిస్సీమోద్ధతిన్ దానిచే । వీయుర్వీస్థలికయ్యెగీడుపవేయి
ద్ధానుకంపామతీ॥

క॥ అనిసతే తానందుండి । ట్లనియెన్ సురలారగంగనవనికిదేబూ
నినవాడుభగీరథుడా । యనకుంబోడసూపునిజన్ రాపగకరుణన్॥

గీ॥ తనువులేదింకనిడుము లెక్కడివిజనుడు । తావకాగారముల
కన్న చేవతాళు । లరిగిరాత్మాలయంబులకాభగీర । థుండొనర్చుచునుం
డెనఖండతపము॥

క॥ నీకశ్రీకరభవ్య । త్పాకావళితోడ గంగ ప్రత్యక్షంబై । యా కాశంబున నిల్చెన్ । రాకాశశిబింబవిస్ఫురత్ప్రభ లొలయన్ ॥

సీ॥ ప్రకటోర్మికావళీ వళులతో నున్నమత్ప్రథితసైకతనితంబములతోడ । లాలితశైవాలవాలబంధముతో విలోలేక్షణపృగండుమీలతోడ । విలసితాంబుజకోశవృత్తస్తనములతో రమ్యారవిందవక్త్రంబుతోడ । పృథుతరావర్తనాభీవివరంబుతో సమదకూర్మప్రపదములతోడ । హంసకరవంబు లొలయ ననంతవీధి । యందు సాక్షాత్కరించి హార్యంఘ్రిజాత । బలికె స్వతరంగఘట్టనప్రభవనాద । మేదురగభీరసూక్తి భూమివిభు గాంచి ॥

గీ॥ తపము జాలు లెమ్ము ధరణీమహేంద్ర భ । వన్మనోరథంబ వార్యకరుణ । సఫలముగ నొనర్ప జనుదెంచితిని నీదు । చెంగటికి ననంగ గంగ గాంచి ॥

క॥ గంగే మంగళకారిత । రంగే కర్పూరదరమరాళనిభవిభా । సంగే భక్తజనైనో । భంగే మాంపాహి యనుచు బ్రణుతి యొనర్చెన్ ॥

క॥ హరిజేరామేయాజా । వరజేవిభ్రాజితప్రభావజితమహా । విరజేజనకితహరిపద । శరజే మాంపాహి యనుచు సన్నుతి జేసెన్ ॥

క॥ ఈకరణి పల్కి గ్రమ్మర । నాకధునిన్ బొగడె వాసరాంతసటద్ద । ర్వ్యాకరకటకనిషంగమ । హాకల్లోలౌఘకర్షణాత్యార్భటులన్ ॥

సీ॥ సద్బ్రహ్మపదమృషాసౌధంబునకు త్వదూర్మిశ్రేణి నిశ్రేణి యిన్నువాక । నైర్ధీకాఘుచ్ఛలోద్యన్మృగంబులకు నీ కాండంబు కాండంబు కలుషదమని । తాపత్రయాద్రిబృందములకు నీఝురీ శతధార శతధార శౌరిపుత్రి । తీరధరాభాగధీరపజ్జికి నీదు సేకంబ శోకంబ నాకులాత్మ । కేవలచ్ఛాయలిడు నీతటీవనములు । పావనములుగదమ్మ గీర్వాణవంద్య । నీప్రభావంబు వర్ణింపనేర్తు నాకు । గలదె నాతల్లి సకలాపగామతల్లి ॥

ఉ॥ తమ్ములకెల్ల గీర్తులు హితమ్ములు గానిడి భూరిశైత్యా । జాతమ్ములు మారుతమ్ములకు దార్ఢ్యన జేసి సుజీవనంపు । మొత్తముల సత్కపీంద్రులను దన్పుచు భాసిలుచున్న నీసు । వృత్తమ్ములు దల్పగా నభిమతమ్ములు జేకురవే బుధాళికిన్ ॥

ఉ॥ మా ప్రపితామహుల్ కపిలమౌనిదృగంతరవీతిహోత్ర హే। తిప్రకర ప్రచండనిహతిన్ బడిర ప్పెనుబూదికుప్పలన్। క్షిప్రగతిన్ భవల్ల హరి జేర్చి పవిత్రుల జేయనమ్మ భ। ద్రప్రదనిమ్న గాతిలకదా నమరుర్వ్యను భాజవల్లికా॥

క॥ నావినియట్లని యెజగ। త్పావనిసురశైవలిని నృపాలతిలకనే। దేవపథంబున నండిమ। హీవలయము మీద బడిన నెడరు వ్రేడము దే॥

ఉ॥ ఆవిధ మెట్టులన్న వినుమంబరవీధిని శీఘ్రమ। జీవనధార శోకిజగతీవలయంబశలంబును గ్గును। గ్గయివికలంబునొంద దెలయంబులు గావెజగత్కదంబముల్। గావునవాశ్రయింపుము హరంకణుపన్ను భరింప వో నృపా॥

క॥ అనిమిష నది యిటుసుడివిచ। వినపిడపభగీరథావనీవిభుమబు ధావనుదహనాలోకనుపా। వనునాద్యాహృదయభవను భావాబ్జమునన్॥

చ॥ నిలిపిన రేంద్రుడే డొకటి నిష్ఠ మెయిన్ సకలేంద్రియాళినం। చ లనము వాపి మానస వశంబుగ దారిచితన్మనంబనా। విలగతినీశునందు నిచి వీడక చేసె తపంబు దానన। గ్గల పుటను గ్రహంబొదవి గాదిలితో నృపమాళి ముంగలన్।

సీ॥ కాళితో నృప రాజపాళితో శశిబద్ధ మాళితో దిక్పాలకాళితో డ। నందితో జేజేలమందితో గానకమందితో జల్వరాయం దెతోడ। మొక మేముతో గణకదంబకముతో సత్త్వగం శుకముతో నుతుపథాలకముతోడ। ధాత్రతో నిందిరా నేత్రతో గ్రాంచజిద్భ్రాతతో సెకకంటి మాతతోడ। భూతితో నవ్య కారుణ్యభూతితోడ। వ్రతులతో నప్సరోవధూతతులతో డ। హితులతో భైరవాది క్షాత్రితులతోడ। సరసముగురొ త్రిశివుడు సాక్షాత్కరించె॥

గీ॥ ఇట్లు ప్రత్యక్షమయిన గౌరీశుగాంచి। శరధికాంచీతలస్వామి పరసభక్తి। చేనమస్కారములు పెక్కు జేసినమక। చమకసూక్తుల తో నుతుల్సల్పి పల్కె॥

దండకము॥ శ్రీమన్మహాదేవ దేవాగ బాణాసబాణాదికత్రాణ పాణౌకృతాపర్ణ పర్ణాశిభావాంబురుట్కర్ణికాగార గీరాశ్వసంహారపారందరేభాబ్జ కర్పూర శేషోరగోద్యత్ప్రభాపూరధిక్కారి శోభాంగమాతంగ రక్షోంధకోగ్రాంధకారార్కదర్వీకరాకల్ప కల్పాంతవేళా కరాగ్రేద్ధ ధక్కాధమత్కార నిర్హ్రాదభిన్నాఖిలాండాండ తద్వ్యాద్య గర్భప్రజిర్ఘాత పచ్ఛబ్ద శాస్త్రాది సూత్రౌఘపూర్ణానవ ప్రాణవాతూల వాతంధయాధీశ హాలాహలస్త్యాత కంఠాజిరస్థాన భానూడుపాగ్న్యక్ష యక్షాదిరాణ్మిత్ర సుత్రామముఖ్యామరస్తోమ సంస్తూయమానాంఘ్రి పంకేరుహద్వంద్వ వందారుమందారనీవద్వితీయామ్మబ్రహ్మవైయుండి తర్వాత సంశుద్ధసత్వప్రధానైక మాయాగతిన్ దివ్యసాకారవేషన్ బ్రవర్తించి రుద్రాచ్యుతాంభోజగర్భాకృతుల్దాల్చి విశ్వక్రియాధార సంశోభివైయున్న యోయన్న నిన్నెన్న నేనెంతవాడన్ విధీంద్రాది బృందారకుల్జాలరన్లాట మచ్చిక్కి మాత్రంబుగాగోల్తు మన్నింపవే కంధరప్రోత దుర్వారహాలాయుధాకృష్టముగ్ధర్భకాతన్ స్వనాథాచ్ఛ లింగోదరావిర్భవీభూత రూపాంఘ్రి నిర్ఘాతపాత ప్రభగ్నాంతకోరః కవాటాకృపీటాశు గాకాశ భూవహులన్ దొల్తగల్పించి యామీద సర్వంబునుం జేసి పోషించి మాయించి జెన్నారు నిన్నెవ్వరిన్ బోల్తునోయయ్య త్రయ్యాంత విద్యామిషాదర్శ సందర్శితాకార మాలూరపత్రంబు నీమీఁదనర్పించు వారెన్నఁడాలింపరా భీలకాలాశ్వకంఠోపకంఠ స్ఫురద్ఘంటికారావమోదేప సంసారవారాకరం బీదగాలేని యీబీదకేట్లోడవైయొడ్డు వట్టింతువో దిక్కునీవంటి నావంటి దీనావళిం బ్రోచు భారంబునీదేకదా శోకదావోరు జీమూత జీమూతజాధీశ ధీశాలిసంతాన సంతానసంపచ్ఛుభాధీన సమ్యక్కృపాలీల యోరక్షమాం రక్షమాం రక్షమాం॥

చ॥ చలమున తండ్రితాతలొక సంయమిపైజనితక్రోధ దృ।
గ్జ్వలన శిఖాహతింగుమిలి కాలి వసుంధరబూదికుప్పలై। నిలిచిరివాని
ముంపసురనిమ్నగ వేడగదోచి మజ్జు। జ్వలితరథాగ్రకోప దురసావల
యొబ్బని పల్కియిట్లనెన్ ॥

క॥ పైనుండిధరకుడిగుమ। త్వాసియాభీలరయముభరియింపగనీ।
శానుడుదక్క తడన్యుడు। గానగరాడనిన నిన్నుగంటి పశుపతీ॥

చ॥ అనిపలుమారుమ్రొక్కిన నృపాగ్రణిగన్గొని ఫాలలోచనుం।
డనిమొదలంధరింతు సజరాపగదెమ్ము భవత్తపంబునా। మనము గరంగజే
సె బుధమాన్యులు ధన్యులు సద్వతాన్యుల। త్యనఘులు పుత్రకుల్వొ
డమునట్లుగ నీకు వరంబొసంగితిన్॥

క॥ అనవుడుహర్షించిదిలీ। పనృపాలసుతుండుగంగ బ్రాధింప
గవ। చ్చెనఖండపాండుడిండీ। రని కాయము మింట శశికరచ్ఛటసినన్॥

శా॥ తారామండల మంతరిక్షము జగద్వారంబు వ్రీలన్ మహా।
గ్రారావం బొనరించుచున్ గులమహీ ధ్రౌఘంబులో ధాత్రితో। గౌరీ
శుంగొని భోగిలోకమున కేంబోవుమాడ్కిన్ ఘన। ద్వారంబెల్లనుదా
నమై యఖిలజీవవ్రాతముల్ భీతిలన్॥

కం॥ ఏతెంచుసురాపగగ। ర్వాతిశయంబడప పుష్కరాలకుడగ
జా। నేతకపర్దము బెంచెన్। ఖ్యాతిగ దేవనదిదత్కుహరమున బడియెన్॥

చ॥ పడి వెడలంగలేక వృషవాహకపర్దము నందడంగన। య్యొ
డయడుగాంచియచ్చెరువు నొందిజగంబులు మ్రింగవచ్చునై। వడిచదలె
ల్లనిండి సురవాహిని తిట్టినయట్లు మాయమై। పొదవడగెన్ గటాయను
చు భూతపతిన్ భజియించె గ్రమ్మరన్॥

గీ॥ ఆభగీరథుభక్తికయ్యభవుడాద। రమున సాక్షాత్కరించి వి
రాజమాన। నిజజటాజూట మొక్కింత నేలకొరుగ। జేయగాడిగ్గ గీ
ర్వాణసింధువిలకు॥

శా॥ ఆలోకంబహిలోక సీమనిడి దివ్యాలోకనశ్రీలచే। నాలేఖా
పగకార్టమింగని మదిన్ హర్షించి నిన్నొంచురా। ట్వాళిన్ సద్గతి కన్న
వచ్చితిని నాపైనల్లవద్దంచుదా। గేలోలిన్ముకుళించెనా నెసగునక్షీణాబ్జ
కోశాళితోన్॥

సీ॥ కపిలునికిన్కకక్కడికి బోవెరపూని నుడివడుచందాన నుడు

లుగ్రాల। సాగరదోగము ల్పనదోచుకరముల కరణి చెన్నగు తరంగము
లుసెలగ। నెండదోయ్యనదికి రాకుండబట్టిన గొడుగులునాజదల హంస
కులము లెసగ। ధునిలోసల భగీరథుకీర్తులూరి భాసిలెనాగఫేనముల్ ద
ళుకులీన। వచ్చెమిన్నేరు మేమేడజూచ్చియుందు। మనియఘుంబులు
మొరజెట్టెనభవుగూర్చి। యనగపంకజములనుండి యళులులేచి। ఘోరన
మహాబిలముడాసి మోతలిడగ ॥

చ॥ ముహురుదితోగ్ర ఘోషణ సమూహము లాకసమంటరో
దసీ। కుహరము వ్రీలబెల్లు బికిగొబ్బునఁ బారి పరోంతరంబులన్। లహరుల
నింపి సప్తగతుల న్ప్రవహించె బలర్యజేందిరే। శహారముఖాధ్వరాశను
లు సంస్తుతులంబర వీథిసల్పగన్ ॥

గీ॥ నిరఘులగుచు పావనీహ్లాదినీనలి। నీసమాహ్వాయముల నెగ
డుమూడు। వాకలేగె తూర్పువై పునకూమిఁకాం। డోలలందుహంసపా
ళులూగ॥

క॥ సీతసుచక్షువుసింధువు। లాతతగతినేగె పశ్చిమాశకుమూడు।
రీతలవైదికవృజన। వ్రాతాగశతారలై ప్రబలుధారలతోన్॥

క॥ అనిష్టాపగలందు విభాసిలునొక వాకవెడలి వచ్చెదిలీప। క్ష్మా
సుత్రామాత్మజుతో। భాసురవిశదప్రవాహవైభవయుగుచున్ ॥

సీ॥ దివికేగదివ్యుర వైదికుల కెసంగునిచ్చెనలు నాభూరిపీచిక
లుగ్రాల। ద్రిప్పుడునిట్లఘుశ్రేణులనెల్ల నిస్కరణినావతఁసంఘాతమను
ర। తారలతోజెల్లి దనరింపజనురీతి ఖతలంబునకుపయఃకణములెగయ।
నార్యకీర్తులకు దీప్తెపరాపగలనవ్యిపమాడ్కి డిండీర వితతి వెలయ।
పృథివిపెంపెల్ల వీక్షింతు పెక్కుకనుక। నన్నచందాన మీనచయంబు
లొప్ప। నమితవారిచరములు జెల్వారవచ్చె। నాకతటినీతిలకము భూ
లోకమునకు ॥

ఉ॥ అంతశతాక్కన్మై యమరునట్టుల కాంతిమదచ్ఛరత్నసం।
క్రాంతకలాపజాల రుచిరప్రభలాకసమెల్లనిండగా। దంతివిమానముఖ్యా

ముల దాలిచివచ్చిరి వేగనప్పరః। సంతతితో మరుత్ఖచర సాధ్యవసుప్ర ముఖాళితోసురల్॥

సీ॥ స్వవిమానబద్ధహంసగరున్నికాయంబు నింగిపైవెంబు వెన్నెలలుగాయ। పార్శ్వంబులనునవ బ్రహ్మలేతెంచుచు నవకల్పవిధానంబుల డుగ। నముతోపనిషదన్వి తామ్నాయములునాల్గు పురుషాకృతులబూని ముందునడువ। నలఘుస ప్తవ్యాహృతులతోడ గాయత్రిసుతిమాతడాసి నంస్తుతులొనర్ప। స్ఫటికపాంచాలి కాంతికపద్మరాగ। రత్నచిత్రంబుకరణిగీర్వాణుతోడ। వచ్చెపరమేష్ఠినిర్జరా పగనుజూడ। నజరపాదులగేల్మోడ్పులందుకొనుచు॥

ఉ॥ అందరు నిర్జరాదులు సురాపగలోన కృతావగాహులై। వందనముల్ ఘటింపుచు జపంబులుచేసిరి మున్గియప్పరో। బృందములాడెంతట మునీంద్రులు స్నానములాచరించియు। నందముమీరగాసుమగణంబుల బూజలొనర్చి రెంతయుః॥

శా॥ ఆపుణ్యాపగలోన మున్గికలుషవ్యాపారులుంశాపవం। తాపుల్ నాకము జేరుచుండ సురగంధర్వాప్సరోయక్షకా। ప్తాపుల్ దానవదైత్యరాక్షసులు భాస్వద్వంశజస్యందనం। బేపారం జనుచోవడెందవిలి రిద్ధేష్టప్రకామ్యార్థులై॥

క॥ లహరీజలరయవిదళిత। బహులామార్గ్యామయగుచు బరతెంచితపో। వహుడగు జహ్నుసయధ్వర। మహిమంచెన్నొత్తతో నమరధునిసరణిః॥

సీ॥ సారథవిత్రచషాలారణి శ్రేణి తరగలపై దేలివరదబట్టి। పరమాన్నపృషదాజ్య చరువులతో జన్నుఝురిచంద్రకితము లై పరవసాగె। ప్రాగ్వంశముఖయాగ భవనోత్కరిచ్ఛాదనములు వేణువులుదూరముగజరిగె। సామాజికత్విజ్ఞి చయమెల్లచేమూతిచే రోధము నకువచ్చెరిదలంక। యురుతరపువెల్లి బోనోడియుద్గుగుడుచు। చుంచుగొందర నీతగాంద్రుడుపనితుల। నొడ్డుజేరిచి రంత జహ్నుండుగనలి। కటకటంబుల దరగదా

గంగననియె॥

చ॥ క్రతుపురుషాంఘ్రిపద్మమునగల్గితివధ్వర భుక్తిరాంతిక। శ్రీ తివసియించితీవు గుణశీలవటంచెద నమ్మియుంటి। దుర్గతివగుచుణ్ గలంచితివి మామఘమద్దిర పంకకారిణుల్। తతజడవర్తనల్ గుటిల తారత లెక్కదరే సమున్నతిణ్॥

సీ॥ వక్రంపునడవడి వదలకప్పృథుకీర్తిణ నడుగు బట్టించిన గడుసు తనము। బలుగాలిసోకి బొబ్బలువెట్టుచును మేరమాలివతిణంచు గయ్యాళితనము। గడుతక్కువలకు చక్కగసాగి యున్నతస్థలుల కెక్కగ లేని చౌకదనము। మించియొడ్లకుగాసి నించిబిట్టుగగురుతరుల గీటడగించు దగరతనము। ధీవరులకు విసారాళి తేగమిచ్చు। నట్టిటక్కరితనము డాయంగవచ్చు। వారిపైవిషములుజిల్కు పలుచతనము। గన్ననినులో కపావనివన్న నగరె॥

చ॥ పొరిబొరిసీరువట్టి కడుబుగ్గలుబెంచి కరంబురాగవై। యరచుచుభంగపాళులు రయంబుననొడ్లకు రాగ జేసియ। ద్దిరభువనంబులణ్ నుడుల ద్రిప్పితినంచును ద్రుళ్ళబోకుని। ష్ఠురగతి నీదుజీవనము సున్నగజేయక మానవేర్తునే॥

క॥ అనివదనముబెంచిఘనా। ఘనగర్జానినదమున జగత్పావని యూ। ధునిగ్రోలికడలిగొన్నబు। ధుని బోలివెలింగెరోషఘూర్ణాహామతియై॥

చ॥ అదిగని యాభగీరథ జనాధిపచంద్రుడు జహ్నుమౌనికిణ్। పదములభక్తిమ్రొక్కలిడి సారతరోక్తుల బల్కె సాగరుల్। మదమున కార్దమిందవిలి మ్రందిరి సాధులనేచువారికె। ట్లొదవుశుభంబు లిప్పుడు బహుశ్రమకోరిచి గంగదెచ్చితిణ్॥

క॥ సాధుః ఝురమన్నుశివా। సాధువితల జిక్కినలైనసెనిచ్చటనా। సాధునికావనవైన్యస। సాధునినన్ బ్రోవుమజరనదినివిడికృపణ్॥

గీ॥ అయ్యో శతసహస్రసహాయనంబులుసాగ। రాళిగెడసినేటికమ

లచరిత ! యొదవ దక్కటూతిలోదకదానంబు ! వారలెంతపాప కారు
లొక్కొ ॥

సీ॥ పేరుమాసెగడయ్యె పృథులహారులుతావ కాంబకేంధానకీ
లాళిదవిలి ! పొడవడంగెనుబిట్టు భూర్యామిఁ కలుభవచ్చటులరోషాన
లోష్ణక్రమమున ! కడలంటెపుండరీకములెల్ల యుష్మదుద్గాథతరోచ్ఛ్వా
సఘట్టనమున ! నుడిగిపోయెనుకంకణోత్కరంబులుత్వత్తపస్సారదుర్దాం
తభానుతతుల ! చదలారసివచ్చుమిన్నేటిజలము నెల్ల ! నిలువబడిద్రావిమా
ర్చుంటివలవులేక ! బాపురేసీమహిమ లెంచపాప రేడు ! చాలునేదూరితగ్లా
నిజహ్నుమౌని ॥

క॥ అనియంశుమన్నృపాలకు ! మనుమడువినుతింపసుర సమాజ
ముతోడై ! మునివిభుగీర్తించిరికను ! లెనిమిదిగలవేల్పుపిదప నిట్లని
పల్కెఁ ॥

చ॥ క్రతుఫలమిచ్చినాడ మునిరాజవహింపుము శాంతి తేవతా !
శతములకెల్లప్రీతిగరసన్విడుమయ్య సురాపగఁ ! భవత్సుతయగుచుంద్ర
కాశిలుకుతూహల మూనుముమానుమల్కడు ! ప్పతితులనేనిబ్రోచు దె
లివాకనునీవరికట్టుటొప్పునే ॥

క॥ నావినిమునికేల్మ్రొగిచిన ! తావననినుగంటిమంటినమర జ్యే
ష్ఠుఁ ! బావనునీయాజ్ఞసరి ! జీవనమిక లిడువబూనితినియనియంతఁ ॥

ఉ॥ వెంగిలిగాదెనోట విడవేలుపువాకకబంధమంచుదా ! గంగ
నువీడెజహ్నుముని కర్ణసురంగము పెద్దజేసిగో ! త్రంగమకించిదూకుతరి
రాజిలెదజ్జలధారమౌనికీర్త్యంగన గొండ్లిలోనభినయస్థితిజూచిన బాహు
వ్రోయనఁ ॥

మ॥ మునినాడింథముదుర్వరాసతికిసోమ్ముల్సేయశబ్దగ్రహం ! బను
కమ్మచ్చునవెండికమ్మియిడి దూయఁదీవమైబొల్చుచా ! యనుగంగాజల
ధారభవ్యసితవర్ణాధారమైభూతలం ! బునకుండిగ్గి భగీరథుంగదిసెవిస్ఫా
ర్జత్తరంగార్భటుఁ ॥

ఉ॥ క్షోణిపువెంటదోయనిధిఁజొచ్చి రసాతలసీమ బాకిగీ। ర్వాణతరంగిణీమణి జవంబున సాగరభూతివేదికా। శ్రేణులముంచిపారె సరసీజహితాన్వయుగాంచియంతవా। ప్రాణవిభుండుబల్కె పృథుగాంగతరంగఘుమంఘుమార్భటుల్॥

గీ॥ పొసగునందాక సర్వతోముఖము లబ్ధి। నంతపర్యంతమాదితేయాలయంబు। బాయరా సాగరులు గ్రాలు నీయశంబు। ధాత్రిమిన్నేరెసంగునందాక వత్స॥

ఉ॥ దివ్యవిభూషణంబులను దివ్యదుకూలకలాపకంబులన్। దివ్యలతాంతమాలికల దివ్యసుగంధములం ధరించియా। దివ్యులపీట సాగరులు దేలుదురక్షయభోగముల్ భవ। ద్దివ్యతపోవిభూతి పితృదేవగణంబునకీదె సౌఖ్యముల్॥

ఉ॥ తాతయుతాతతాతమరి తండ్రియు దాలిచిపూర్తిన్ సేయలే। కీతటినీవ్రతంబు దివికేగిరి దీనిఫలింపజేసివి। ఖ్యాతివహించినాడవుగదయ్య దదభ్రతరంగిణీప్రభా। వ్రాతసదృగ్యశోనటకిరంగములాశలుగాగ గ్రాలుమీ॥

శా॥ మూలస్తంభమవైతిధర్మములకీ పుణ్యోదకశ్రేణిచే। జాలన్ స్నానవిధానముల్ సలిపి యశ్రాంతంబభీష్టార్థరిం। భోళిన్ గైకొనుమీశ్వరాచ్యుతపదాస్తోకార్చనాద్యుత్సవ। శ్రీలన్ దేలుము నేలయేలుము ధనార్థిప్రాణులం బ్రోవుమీ॥

శా॥ కాకుత్స్థాన్వయకంజభానులు కళాకాకోదరేశుల్ కృపా। లోకుల్ నీకు దయింతురాత్మజులు సుశ్లోకుండవై యుండుమో। పాకారాతిసదృక్షభోగయని యాపద్వ్యాపనుండేగభా। పాకాంతాయుతుఁడై స్వలోకమునకార్థన్ దేవతాపాళితోన్॥

ఉ॥ ఆదటగంగలో మునిగి యర్వాదివేపుర కాభగీరథ। క్ష్మాదయితుండు సల్పిన ప్రశస్తతిలోదకదానలీలచే। పాదుగవారు దివ్య తనుభాసితులై నిజనప్తకంచిత। శ్రీదనరార దీవనలు సేయుచు నాకము జేరిరున్నతిన్॥

ఉ॥ ఉన్నతదివ్యలోకముల కొప్పుగ సాగరకోటి జేరవి। ద్యన్నిక
రంబులం బిలిచి తద్వసుధావిభుఁ డిచ్చె దానముల్ । పన్నుగ నగ్రహారముల
భర్మకలాపములన్ మణుల్ వరా। లన్నము బెట్టి సర్వసుజనాళికి షడ్రసనం
యుతంబుగన్ ॥

ఉ॥ పిమ్మట నాభగీరథుఁడు పేరిమి నూర నయోధ్య జేరుచు । ట్టమ్ము
లుమిత్రపాళులు భటచ్ఛటలుం సచివుల్ గళాఢ్యవా। ర్గమ్ములు సంతసింపరి
పురాజకదంబము ఘోరశైలదు। ర్గమ్ముల నాశ్రయింపగ ధరాతల మేలె గృ
పాణపాణియై॥

శా॥ శక్రాద్యష్టదిగీశ్వరుల్ బొగడ నిస్సాణానకధ్వానమా। శా
క్రోడంబులు వ్రీల జేయగ చమూచక్రార్భటుల్ రేగ వా। ర్ధిక్రూరాస్వనపాళి
మ్రింగ జని వైరిక్ష్మాపులం గెల్చి ని। ర్వక్రప్రీతి దురంగమేధములు గోత్రం జే
సె రేడావలన్ ॥

సీ॥ ఆభగీరథుఁడు దా నశ్వమేధంబులు సేయుచో వేద్వార వేయివే
ల। తేరులకన్నెల నారూఢిగా నలంకారంబుగా వించి గారవమున। వరదం
బులకు నూరు కరులఁ గరికి సహస్రతురంగములను దురంగమునకు। గోప
రంపర నట్లు బాపింపగా జేసి భూరిభూరియుతంబుగా రహించి। దానములు
మహీసురానీకముల కిచ్చి। యంతరీపవితతులన్ని పొగడ। నెగడుచును శ్రు
తాద్యవేకాత్మజుల గాంచి। పాలనంబు జేసె నేలయెల్ల ॥

మ॥ వృజినఘ్నంబగు నీకథన్ జదివినన్ విన్న స్వరాయుర్మ్మ ఎకం।
డజులై శ్రీధనధాన్యకీర్తియుతులై నందీభవత్సర్వనా। కజులై యుండుటె
గాక వారిపితృసంఘాతంబుల శ్రాంత సౌఖ్యజగద్వాసులుగా గలారుపృథు
భోగప్రోజ్జ్వలాకారులై ।

క॥ కార్యంబులెల్ల నగు నఖి। లార్యులచే నుతులు గాంతు రాము
ష్మికపుం। జర్యసుఖింతూరు దుద మునివల్యావళులార యీనృపతికథ విన్నన్ ॥

మ॥ కరసంభాసిదరారివత్సముఖరక్షశ్శైల జంభారినిష్ఠురదారి
ద్రవ్యధవాభ్రభవారి నియమిస్తోమాత్మసంచారిమం। ధరగోవర్ధనధారిపూ

నిర్వచనభగీరథోపాఖ్యానము.

ర్ణతరసంధాకారివేదాంతపం। జరశౌరగుడిపూడి శౌరిగుణవిస్తారానుచా
రీహారీ ॥

క॥ సారస్యమంతతస్కర। దూరమహైనఃకుభృద్భిదురశితధా
రా। వారసుధాంధోరత్సా। భారనిజశ్లోకమిళిత బహులాశార ॥

తోటకము॥ నరకాసురకాయవినాశనధ। స్మరతానిరతామర రా
జసమా। దరణాశరణాగతకల్పకస । త్కరుణావరుణాలయకమ్రగుణా॥

గద్య॥ ఇది శ్రీమన్మేధా దక్షిణామూర్త్యష్టమూర్తిక దా
క్షిణ్యానులబ్ధ కవితాసార సుభద్రాంబికా పిచ్చ
యామాత్య కుమారతురగాన్వయపయ
స్సాగరాభోగ తారాజార వేంకటక
విధీరప్రణీతంబైన నిర్వచన భగీర
థోపాఖ్యానంబను మహాప్ర
బంధంబునందు చతుర్థా
శ్వాసము సంపూర్ణ
ము.

